RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 310 | మంగళవారం | 14 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

వడగళ్ల వానలు.. హెచ్చరించిన వాతావరణ శాఖ

2

ఊరెళ్లిన నగరం

సంక్రాంతి పండుగ రికార్డును బ్రేక్ చేసేసింది

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : బస్టాండ్ బిజీబిజీగా మారింది.. రైల్వే స్టేషన్ ఇరుకైపోయింది. హైవేలు మరీ చిన్నగా తయారయ్యాయి. ఓట్ల పండుగ.. సంక్రాంతి పండుగ రికార్డును బ్రేక్ చేసేసింది. ఓటు వేసేందుకు భాగ్యనగరం బయల్దేరి వెళ్లింది. ఓట్ల జాతరతో పాటు వరుస సెలవులు కావడంతో నగరవాసులు స్వస్థలాలకు క్యూకట్టారు. దీంతో భాగ్యనగరం బోసి పోయింది.ఎన్నికల పుణ్యమాని హైదరాబాద్ సిటీ అంతా ఒక్కసారిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయింది.రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. నో ట్రాఫిక్.. నో సిగ్నల్స్.. నో పొల్యూషన్‌తో భాగ్యనగరం, నయా నగరంగా కనిపిస్తోంది. కేవలం సంక్రాంతి పండుగ టైమ్‌లోనే

2

అమ్మకానికి మెట్రో...

2

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తట్టు కోవడం సులువు కాదు. ఎప్పుడు బయటకు వెళ్లినా ట్రాఫిక్ కష్టాలు తప్పవు. శని, ఆదివారాలు కూడా విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. వాహనాలు ముందుకు కదలడానికే ఇబ్బంది. ప్రధానంగా జూబ్లీహిల్స్, రాయదుర్గం, లక్డీకాపూల్, అమీర్ పేట్, కూకట్ పల్లి వరకూ ఎక్కడ చూసినా రద్దీయే. గంటల

రాధాకిషన్ రావు ఎవరో నాకు తెలియదు

- ☐ అదే విధానం.. మారని కేసీఆర్
- ☐ ఎవరెన్ని సీట్లలో గెలుస్తారో క్లారిటీ ఇస్తూ జోస్యం చెప్పిన కేసీఆర్
- ☐ ప్రశ్న అడిగిన జర్నలిస్ట్‌నే రివర్స్‌లో ప్రశ్నించిన కేసీఆర్
- ☐ ఫోన్ ట్యాపింగ్‌కు నాకు ఏం సంభందం లేదు : కేసీఆర్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : కేసీఆర్.. ప్రశ్నించారు.. నిలదీశారు. కేసీఆర్.. ఎవరెన్ని సీట్లలో గెలుస్తారో క్లారిటీ ఇస్తూ జోస్యం చెప్పారు. కేసీఆర్.. ఇంకా చాలా మాట్లాడారు? ఓ రకంగా చెప్పాలంటే తనదైన స్టైల్‌లో రెచ్చిపోయారు. సరే ఇవన్నీ పొలిటికల్ స్టేట్‌మెంట్స్.. కాని ఓ విషయంపై మాత్రం క్లారిటీ ఇచ్చారు. ఆయనిచ్చిన క్లారిటీ ఇప్పుడు చాలా క్వశ్చన్స్‌ను మరోసారి రేయిజ్ చేసింది. ఇంతకీ కేసీఆర్ ఏమన్నారో వినండి.. సిటీలో చాలా మంది డీసీపీలు వస్తుంటారు.. పోతుంటారు. బట్ సీఎం లోకల్.. అన్నట్టుగా ఉంది కదా కేసీఆర్ గారు చెప్పిన డైలాగ్..కేసీఆర్ చెప్పిన డైలాగ్‌లో హైలేట్ పార్ట్ ఏంటంటే.. ఇది ఫస్ట్ ఆశ్చర్యంగా.. ఆ తర్వాత షాకింగ్‌గా.. అంతకుమించి ఫన్నీగా అనిపించింది. రాధాకిషన్ రావు ఎవరో సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు తెలియదంటా? ఇదేలా సాధ్యం? అస్సలు అంతుపట్టని క్వశ్చన్ ఇది. ప్రశ్న అడిగిన జర్నలిస్ట్‌నే రివర్స్‌లో ప్రశ్నించారు కేసీఆర్.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరుక్కున్న రాధాకిషన్ రావు ఎవరో నిజంగా కేసీఆర్ తెలియదా? మరి తెలియకుండానే రిటైర్ అయిన

2

అంబెద్కర్ విగ్రహం తల

తొలగించిన దుండగులు



నెల్లూరు, ప్రభాత సూర్యుడు : నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వెంకటగిరి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తల తొలగించారు దుండగులు. సోమ వారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు అంబేద్కర్ తలను ధ్వంసం చేసినట్లు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఏపీలో కమలం ఎన్ని

దక్కించుకుంటుంది?



విజయవాడ, ప్రభాత సూర్యుడు : పీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మొత్తం 10 స్థానాల్లో పోటీ చేస్తోంది. మరి వీటిలో ఎన్ని దక్కించుకుంటుంది? ఎలా పోరాటం చేస్తుంది? అనేది ఆసక్తిగా మారింది. పోటీ చేసే స్థానాల్లో ఎస్సీలకు రిజర్వ్ చేసినవి కూడా ఉండడం గమనార్హం. బద్వేల్, విజయవాడ వెస్ట్, జమ్మలమడుగు, అరకు, ఆదోని, విశాఖ నార్త్, కైకలూరు, ధర్మవరం, అనపర్తి, ఎచ్చెర్ల. ఈ పది స్థానాల్లోనూ

2

ఏపీలో ఎన్నికల సిత్రాలు

నెల్లూరు, ప్రభాత సూర్యుడు : ఫర్ ఎగ్జాంపుల్ ఏపీలో కూటమిగా ఏర్పడిన బీజేపీ, టీడీపీ, జనసేన.. గత ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేశాయి. ఒకరిపై ఒకరు చేసుకున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు.. చంద్రబాబు ప్రధాని మోడీపై చేసిన విమర్శలు అన్నీ ఇన్నీ కావు.. ఇక జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఇందులో ఏం తక్కువ కాదు. ఏపీకి పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ చాలా విమర్శలు చేశారు. కానీ ఈసారి

3

వెంటాడుతున్న మేడిగడ్డ

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : కాళేశ్వరం ప్రాజెక్టు.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తానే ఓ భగీరథుడిని అని చెప్పుకొని మరీ నిర్మించిన ప్రాజెక్టు.. బట్ ఇప్పుడా ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయింది. ఇప్పుడు అక్కడ కనిపించేవి కుంగిన పిల్లర్లు.. బీటలు వారిన గోడలు.. అక్కడ కుంగింది రైతుల ఆశలు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా.. ఇప్పుడా లిస్ట్‌లో చేరింది ఎల్ అండ్ టీ కంపెనీ కూడా.. అదేంటి కంపెనీకి ఏమైంది? చేసిన పనికి డబ్బు తీసుకున్నారు కదా.. అంటారా.. ? కాదు.. వారికి కూడా డ్యామేజ్ జరిగిందిలార్సెన్ అండ్ టూబ్రో.. షార్ట్‌గా ఎల్ అండ్ టీ.. దేశవ్యాప్తంగానే కాదు..

3

ఊరెళ్లిన నగరం



మొదటి పేజీ తరువాయి

సిటీలో కనిపించే ఇలాంటి దృశ్యాలు.. ఇప్పుడు ఓట్ల పండుగకు కనిపిస్తున్నాయి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల కోసం నగరవాసులు పల్లెబాట పట్టారు. తమకు నచ్చిన నాయకుడిని గెలిపించేందుకు సొంతూళ్లకు పయనమయ్యారు.ఎన్నికల వేళ ప్రయాణికుల తాకిడితో టీఎస్ ఆర్టీసీ సంక్రాంతి పండుగ రికార్డ్‌ను బ్రేక్ చేసింది. సంక్రాంతి కన్నా 10 శాతం పైగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నట్లు టీఎస్ ఆర్టీసీ వెల్లడించింది. ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆర్టీసీ బస్సుల్లో 1.42 లక్షల మంది ప్రయాణించగా.. ఇందులో ఏపీకి 59,800 మంది జర్నీ చేసినట్లు పేర్కొన్నారు. రేపే పోలింగ్ కావడంతో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగి అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్లలో ఉండే సెటిలర్లు పెద్ద ఎత్తున ఏపీకి వెళ్లినట్లు టీఎస్ ఆర్టీసీ వెల్లడించింది.

అమ్మకానికి మెట్రో...

కొద్దీ ప్రయాణం. సరూర్ నగర్ నుంచి కూకట్ పల్లికి వెళ్లివచ్చేసరికి కారులో విజయవాడ వెళ్లిపోవచ్చు అన్న సామెత అక్షర సత్యం. అంత రద్దీతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. పెట్రోలు కూడా అత్యధిక స్థాయిలో వినియోగం అవుతుంది.. ఈ సమయంలో మెట్రో రైలు ప్రయాణం ఎంతో సుఖవంతంగా మారింది. తక్కువ ఖర్చుతో అరగంటలో ఎక్కడికైనా చేరుకునే వీలుకలిగింది. మొన్నమొన్న వరకూ మెట్రో రైళ్లు కిక్కిరిసిపోయి నడుస్తున్నాయి. ప్రధానంగా సోమవారం నుంచి శుక్రవారం వరకూ అమీర్ పేట్ స్టేషన్ లో కాలుమోపలేని పరిస్థితి. సాఫ్ట్? వేర్ ఇంజనీర్లు మొత్తం మెట్రో రైళ్లను ఆశ్రయించే వారు. అందుకే ఎప్పుడూ రద్దీగా ఉండేది. ఇక సాధారణ, మధ్యతరగతి ప్రజలు కూడా మెట్రో రైలులో చల్లటి వాతావరణంలో సుఖంగా, సౌకర్యవంతంగా, వేగంగా చేరుకునే వీలుండటంతో అందరూ మెట్రో రైలునే వినియోగించుకునే వారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో కొంత మెట్రో రైళ్లలో రద్దీ తగ్గిందని ప్రచారం జరుగుతుంది. ఫ్రీ బస్సు పథకం కారణంగా మెట్రో రైళ్లు నష్టాల్లో నడుస్తున్నాయన్న క్యాంపెయిన్ జరుగుతుంది. అందులో నిజానిజాలు ఎలా ఉన్నా ఆర్టీసీ బస్సులయితే రద్దీగా ఉంటున్నాయి. మెట్రో రైళ్లు కూడా రద్దీ ఉన్నట్లే కనపడుతున్నా నష్టాల్లో ఉన్నాయని ఆ సంస్థ చెబుతోంది. దీనికి తోడు మెట్రో రైలును 2026 తర్వాత అమ్మకానికి పెడుతున్నట్లు ఎల్ అండ్ టి సంస్థ అధ్యక్షుడు ఆర్ శంకర్ రామన్ చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లోనే కాదు.. పారిశ్రామిక వర్గాల్లోనూ కలకలం రేపుతుంది. ఆయన ప్రకటన వాస్తవమే అయినా.. మెట్రో రైళ్లు ఫ్రీ బస్సు కారణంగానే నష్టాల్లో కూరుకుపోయాయా? లేదా? అన్నది మాత్రం తెలియరాలేదు. ఒక్కటి మాత్రం నిజం.. కొత్త ప్రభుత్వం మెట్రో రైళ్లను విస్తరించాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం కూడా ఈ మేరకు ప్రతిపాదనలను విస్తరణకోసం తయారు చేసింది. అయితే ఎల్ అండ్ టి యాజమాన్యం మాత్రం కారణాలు చెప్పకపోయినా మెట్రో రైల్ సంస్థను విక్రయించేందుకు సిద్ధపడటం ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు మాత్రం ఈ ప్రకటనను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఫ్రీ బస్సు పథకం కారణంగానే మెట్రో రైళ్లు నష్టాల్లో నడుస్తున్నా యని పెద్దయెత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ అందులో నిజానిజాలు ఎలా ఉన్నా.. మెట్రో రైళ్లు సేవలను హైదరాబాదీలకు అత్యంత అవసరం. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అది మాత్రం వాస్తవం.

మొదటి పేజీ తరువాయి

రాధాకిషన్ రావు ఎవరో నాకు తెలియదు

రాధాకిషన్ రావును ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమించారా? తెలియకపోతే టాస్క్‌ఫోర్స్‌లో కీలక బాధ్యతలను ఎందుకు అప్పగించారు? ఇదంతా సీఎం హోదాలో ఉన్న మీకు తెలియకుండానే జరిగిందా? మరి ఈ ప్రశ్నలకు కేసీఆరే సమాధానం చెప్పాలి. కానీ ఆయన మాత్రం వీటిపై నోరు మెదపరు. పోనీ ఎవరైనా ప్రశ్నిస్తే ఇలా రివర్స్‌లో దాడి మొదలు పెడతారు. ఒక్కసారి రాధాకిషన్ రావు కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌ను చూద్దాం.. అందులో ఆయన క్లియర్‌కట్‌గా చెప్పారు. క్యాస్ట్ ఈక్వేషన్స్ అనుగుణంగానే తన సెలక్షన్ జరిగింది. నన్ను సెలెక్ట్ చేసిన తర్వాత చీఫ్‌గా ఉన్న ప్రభాకర్ రావు కూడా తనను సెలెక్ట్ చేసేందుకు అంగీకరించారు. బీఆర్ఎస్ సుప్రీమోకు తెలిసే ఇదంతా జరిగింది. ఇదీ ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో చెప్పిన అంశాలు. మరి ఎవరి మాటలు నమ్మాలి? కేసీఆర్ మాటలు నమ్మాలా? రాధాకిషన్‌రావు మాటలు నమ్మాలా?సమాధానం చెప్పలేదు.. సరే.. కానీ ఆ తర్వాత కూడా ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసుపై మాట్లాడారు. అది మరో హైలెట్.. ఇది దబాయింపుతో కూడిన అంగీకారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ట్యాపింగ్ చేయడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు కేసీఆర్.. అంటే అప్పుడు మీరు చేశారని చెప్పకనే చెబుతున్నట్టు ఉంది ఆయన స్టేట్‌మెంట్.. అంతేకాదు దీన్ని నమ్మేలా మరో స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు కేసీఆర్. హోంసెక్రటరీ పర్మిషన్ తీసుకొని పోలీసులు ఫోన్ ట్యాపింగ్ చేస్తారు. చేసిన తర్వాత దానిని డిమాలిష్ చేసే హక్కు కూడా పోలీసులకు ఉంది. ఇది టెలిగ్రాఫ్ యాక్ట్‌లోనే ఉంది. ఇవన్నీ కేసీఆర్ స్టేట్‌మెంట్సే.. కేసీఆర్ మాట్లాడిన మాటలన్నీ ఒక ఆర్డర్‌లో చూద్దాం.. ఫస్ట్ రాధాకిషన్‌రావు ఎవరు? అన్నారు. తర్వాత ఫోన్ ట్యాపింగ్‌కు నాకు ఏంటి సంబంధ అన్నారు. ఆ తర్వాత పోలీసులకు ఫోన్ ట్యాపింగ్ చేసే రైట్ ఉంది అంటున్నారు. అంటే ఫోన్ ట్యాపింగ్ చేశారేమో అంటూనే.. చేసే హక్కు ఉంది అంటున్నారు కేసీఆర్.. కేసీఆర్ నిజంగా కన్‌ఫ్యూజ్ అవుతున్నారా? లేక ప్రజలను కావాలని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారా? అనేది అర్థం కావడం లేదు.మామూలుగా క్లారిటీ ఇవ్వనప్పుడు రాజకీయ నేతలు చేసే పని మరింత కన్‌ఫ్యూజ్ చేయడం.. కేసీఆర్ ఈ థియరీని ఫాలో అవ్వడమే కాదు.. ఇంప్లిమెంట్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం ఎన్నికల టైమ్ కాబట్టి.. ఫోన్ ట్యాపింగ్ కేసు ఎక్కువగా చర్చకు రావడం లేదు. వన్స్ ఎలక్షన్స్ ముగిసిన తర్వాత ఈ పంచాయితీ మరింత పీక్స్‌కు చేరడం ఖాయంగా కనిపిస్తోంది. మరి కేసీఆర్ ఇప్పుడు మాట్లాడిన మాటలనైనా గుర్తు పెట్టుకుంటారా? మళ్లీ తర్వాత నేనెప్పుడు అన్నాను అంటారా? అనేది చూడాలి.

మొదటి పేజీ తరువాయి

వడగళ్ల వానలు..
హెచ్చరించిన వాతావరణ శాఖ

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని అంచనా వేసింది. ములుగు, కొత్తగూడెం, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. గురు, శుక్రవారాల్లోనూ పలు జిల్లాల్లో వర్షాలు కురిసే పలు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా హన్మకొండ జిల్లా శాయంపేట, ఆత్మకూరు 12 సెంటీమీటర్లకుపైగా వర్షాపాతం నమోదైందని వాతావరణ శాఖ వివరించింది

ఏపీలో కమలం ఎన్ని దక్కించుకుంటుంది?

మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఒకటి రెండు మినహా.. అన్ని చోట్లా బలమైన అభ్యర్థులనే నిలిపింది. ఆర్థికంగా, రాజకీయంగా కూడా.. వారు బలంగా ఉండడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఆ పది మంది గెలుపు ఉంటుందనేది ఆసక్తిగా మారింది.

బద్వేల్: కడప జిల్లాలోని ఎస్సీ నియోజకవర్గం. ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా సొంగా రోషన్‌కుమార్‌ను దింపారు. ఈయన ఆర్థికంగా బలంగా లేకపోవడం మైనస్. అయితే.. టీడీపీ తరపున ఉన్న కేడర్‌ను తనవైపు తిప్పుకొన్నారు. ఇది ఆయనకు ప్లస్ అవుతోంది. ఇక్కడ నుంచి వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధ బరిలో ఉన్నారు. ఈమెకు వైఎస్ అవినాష్ సహా పార్టీ నాయకులు అండ ఉంది. దీనికి తోడు మహిళ అనే సానుభూతి కూడా కలిసి వస్తోంది. దీంతో ఫైట్ టఫ్ అయినా.. గెలుపు సుధదేనని చెబుతున్నారు.

విజయవాడ వెస్ట్: అందరికీ కళ్లూ ఎక్కువగా పడిన నియోజకవర్గం విజయవాడ వెస్ట్. ఇక్కడ నుంచి సుజనా చౌదరి బీజేపీ తరఫున పోటీలో ఉన్నారు. కోట్లకు కోట్లు కుమ్మరిస్తున్నారని వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఇక్కడ టీడీపీ ఆయనకు కలిసి వస్తున్నా.. జనసేన తరఫున ప్రచారంలో ఎవరూ కనిపించడం లేదు. పైగా మైనారి టీ ఓట్లు ఈయనకు పడే అవకాశం లేదు. నియోజకవర్గానికి చెందిన నాయకుడు కాదు. దీంతో ఈ సీటు దక్కడం అంత ఈజీ అయితే కాదు.

జమ్మలమడుగు: ఆదినారాయణరెడ్డి బరిలో ఉన్నారు. ఈయనకు బలమైన ఓటు బ్యాంకు ఉండడం.. స్థానికంగా పోల్ మేనేజ్‌మెంట్‌పై పట్టు ఉండడంతో ఈయన గట్టి పోటీ ఇచ్చినా ఇది వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట కావడంతో ఆది గెలిస్తే సెన్సేషనే అవుతుంది. అరకు: ఇది ఎస్టీ నియోజకవర్గం. మోడీ ప్రభావం ఇక్కడ ఉంటుందని బీజేపీ ఆశలు పెట్టుకుంది. పైగా టీడీపీకి కూడా బలమైన నియోజకవర్గం. పంగి రాజారావును బీజేపీ ఇక్కడ నిలబెట్టింది. బలమైన వైసీపీ ఓటు బ్యాంకును చిల్చితేనే తప్ప.. ఇక్కడ ఆయన విజయం దక్కించుకోవడం సాధ్యం కాదనే వాదన ఉంది.

ఆదోని: కర్నూలు జిల్లా ఆదోని నుంచి బీజేపీ పీవీ పార్థసారథికి అవకాశం కల్పించారు. ఈయన గెలుపుపై భారీగానే ఆశలు ఉన్నాయి. కానీ, వైసీపీ ఓటు బ్యాంకు స్ట్రాంగ్? ఇక్కడ ఓటరు మరోసారి వైసీపీ సాయిప్రసాద్ రెడ్డి వైపే ఉన్నారంటున్నారు.

విశాఖ నార్త్: మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును ఇక్కడ నిలబెట్టారు. ఆయనకు ఉన్న ఇమేజ్. మంచితనం.. ప్రజల్లో ఉన్న సానుభూతి వంటివి కలిసి వచ్చే అవకాశం ఉంది. అయితే వైసీపీ నుంచి గత ఎన్నికల్లో ఓడి ఐదేళ్ల పాటు ప్రజల్లో ఉన్న కెకె రాజుతో గట్టి పోటీ ఎదురవుతోంది. ఇక్కడ కొద్దిగా ఛాన్స్ అయితే ఉంది.ః కైకలూరు: మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. గత 2014లో గెలిచిన ఆయన మంత్రిగా కూడా చేశారు. ఇది ఆయనకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. గెలిచే అవకాశం కూడా ఉంది. ఇది బీజేపీ గెలిచే సీట్లలో ఒకటిగా పేర్కొంటున్నారు.

ధర్మవరం: బీజేపీ ఫైర్ బ్రాండ్ సత్యకుమార్ యాదవ్ ఇక్కడ బరిలో ఉన్నారు. ఆయన గెలుపు కోసం. టీడీపీ కూడా ప్రయత్నిస్తోంది. కానీ, వైసీపీ ఇక్కడ బలంగా ఉండడం. బీజేపీలోనే వరదాపురం సూరి.. ప్రచారానికి దూరంగా ఉండడం వంటివి సత్యకుమార్‌కు మైనస్‌గా మారాయి. ఇక్కడ గెలవడం సాధ్యం కాకపోవచ్చనే అంచనాలు కూడా వస్తున్నాయి.

అనపర్తి: ఈ సీటును బీజేపీ దక్కించుకునే అవకాశం ఉంది. ఇక్కడి టీడీపీ నాయకుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి చివరి నిమిషంలో బీజేపీ కండువాకప్పి.. టికెట్ ఇచ్చారు. ఇది బీజేపీకి మేలు చేసే అవకాశం ఉంది. సో.. ఇక్కడకూడా పార్టీ గెలిచే ఛాన్స్ ఉందంటున్నా ప్రస్తుతానికి గట్టి పోటీయే ఉంది.

ఏపీలో ఎన్నికల సిత్రాలు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు వచ్చే సరికి సీన్ మారిపోయింది. అధికారం కోసం ఏకమయ్యారు. వైసీపీపై యుద్ధానికి శంకం పూరించారు. ప్రస్తుతం ఒకే వేదికపై కూర్చొని కలిసి అధికార పార్టీని టార్గెట్ చేశారు. ముఖ్యంగా బీజేపీ–టీడీపీ పొత్తునైతే దాదాపు ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయలేదు. కానీ దాన్ని చేసి చూపించారు చంద్రబాబు, మోడీ. ఈ ఎన్నికల్లో ఇదే పెద్ద ఎన్నికల స్టంట్..ఇదే పెద్ద షాక్ అనుకుంటే.. వైఎస్ఆర్‌టీపీ పార్టీ పెట్టిన వైఎస్ షర్మిల.. దానిని కాంగ్రెస్‌లో విలీనం చేయడం మరో విశేషం. ఏ కాంగ్రెస్ పార్టీపై అయితే షర్మిల తీవ్ర విమర్శలు చేశారో.. అదే కాంగ్రెస్‌లో ఆమె తన పార్టీని విలీనం చేస్తారని అస్సలు ఎవరూ ఊహించి ఉండరు. ఇదే ఒక హైలేట్ అయితే.. కాంగ్రెస్‌లో చేరిన షర్మిల అన్నయ్య వైఎస్ జగన్‌ను టార్గెట్ చేయడం హైలేట్‌కే హైలేట్.. గత ఎన్నికల సమయంలో వైఎస్ షర్మిల అన్నయ్య కోసం మండుటెండల్లో తిరిగారు. జగన్‌ను గెలిపించాలంటూ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు అన్నయ్యపై విమర్శలు చేస్తూ..అది కూడా అలాంటి ఇలాంటి విమర్శలు కాదు. సొంత చెల్లికే న్యాయం చేయలేని వాడు.. ప్రజలకు ఏం చేస్తాడంటూ.. వ్యతిరేక రాగం ఎత్తుకున్నారు.ఇందులో కోసమెరుపు ఏంటంటే.. అన్నాచెల్లెల్ల మధ్య తగువులాటలో చిక్కుకొని ఎటూ తేల్చుకోలేక విమానం ఎక్కేసిన విజయమ్మ కూడా.. ఆఖరి నిమిషంలో ఎవరికి ఊహించని షాక్ ఇచ్చారు. ఇన్నాళ్లు న్యూట్రల్‌గా కనిపించిన విజయమ్మ.. ఇప్పుడా ముసుగును తొలగించి.. షర్మిలకు జై కొట్టారు. కడప ప్రజలు ఆమెను పార్లమెంట్‌కు పంపించాలంటూ ఓ ట్వీటారు.. ఇది కూడా ప్యూర్ ఎన్నికల స్టంటే.ఇక మరో హైలేట్.. పవన్ కల్యాణ్, చింతమనేని ప్రభాకర్ ఉమ్మడి ఎన్నికల ప్రచారం.. గత ఎన్నికల్లో వీరిద్దరి చేసుకున్న పరస్పర విమర్శలు ఆ ప్రాంత ప్రజలు, సోషల్ మీడియా మర్చిపోలేదు. చింతమనేనిని ఓ రౌడీ అన్నారు పవన్.. దానికి కౌంటర్‌గా చింతమనేని చిందులు వేశారు. కానీ ఇదంతా గతం.. అప్పుడంటే వేరు వేరుగా పోటీ చేశారు.. కానీ ఇప్పుడు కూటమిలో ఉన్నారు కదా.. వెంటనే టంగ్ ట్విస్ట్ అయ్యింది. ప్రేమ ఉన్నవారే తిట్టుకుంటారు? కొట్టుకుంటారు? అంటూ జనసేనాని సెలవిచ్చేశారు.ఇదేక్కడి రాజకీయమని ముక్కున వేలేసుకుంటున్నారు ప్రజలు.. అంటే ఇప్పుడు తిట్టుకుంటున్న వాళ్లు వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అవకాశాలు కూడా ఉన్నట్టే కదా.ఇవీ మెయిన్ లీడర్స్ పంచాయితీలు.. ఇప్పుడు రెండో స్థాయి నేతల విషయానికి వద్దాం.. టీడీపీలో టికెట్ దక్కని వారు వైసీపీలో చేరారు. వైసీపీలో టికెట్ దక్కని వారు టీడీపీలో చేరారు. కండువాలు మారాయి. పార్టీల పేర్లు మారాయి. అభ్యర్థులు మాత్రం వారే ఉన్నారు. ఇన్నీ చిత్రవిచిత్రాలను చూసే భాగ్యం మాత్రం ఏపీ ప్రజలకే దక్కిందని చెప్పాలి. ఇవాల్టితో ప్రజలకు వినేబాధ పోయింది. నేతలకు కంఠశోష కూడా పోయింది. మళ్లీ ఎన్నికల ఫలితాలు బయటికి వచ్చే వరకు ఏమీ ఉండదు. ఏమైనా ఫలితాలు అటు ఇటు కాకుండా వస్తే మాత్రం.. ఇప్పుడు సీన్స్ మాత్రమే చూశారు. తరువాత సినిమా చూపించేందుకు కూడా ఏమాత్రం వెనకాడరు మన నేతలు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్

పటాన్ చెరు – ప్రభాత సూర్యుడు : ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి పటాన్ చెరు పట్టణ కేంద్రంలోని 232 పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే పోలింగ్ శాతం ఎక్కువగా నమోదవుతుందని, పట్టణ ప్రజలు ఎన్నికల రోజును హాలిడేగా భావించకుండా ప్రతి ఒక్కరూ తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జరిగినటు వంటి లోక్ సభ ఎన్నికల్లో హైదరాబాద్ నగరం అత్యల్ప ఓటింగ్ శాతాన్ని నమోదు కావడంతో విచారం వ్యక్తం చేశారు.

వెంటాడుతున్న మేడిగడ్డ

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రస్టేజీయస్ ప్రాజెక్టులు చేపట్టిన కంపెనీ.. దేశంలో ఎన్నో డ్యామ్‌లతో పాటు రోడ్లు, భవనాలు నిర్మించిన కంపెనీ ఎల్ అండ్ టీ.. ఈ ఏడాది మార్చితో ముగిసిన క్వార్టర్‌లో కూడా 4 వేల 396 కోట్ల నికర లాభాలను సాధించింది ఈ కంపెనీ.. గతేడాది మార్చి క్వార్టర్‌తో పోలిస్తే ఇది 10 శాతం ఎక్కువ.. బట్ ఇప్పుడా కంపెనీ ఓ రాష్ట్ర ప్రభుత్వానికి సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. కారణం కాళేశ్వరం ప్రాజెక్ట్..కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు ఓ లెటర్ వచ్చింది. అది ఉత్తరాఖండ్ ప్రాజెక్టుల అభివృద్ధి సంస్థ రాసిన లెటర్.. అందులో సూటిగా ఓ ప్రశ్న ఉంది. అదేంటంటే మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి కారణం ఎవరు? ఈ వివరాలను వీలైనంత త్వరగా తెలపగలరు. ఇది ఆ లెటర్ సారాంశం.. అదేంటి ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు ఏంటి లింక్ అనే కదా మీ డౌట్.. ఉంది.ఉత్తరాఖండ్‌లో గౌలా నదిపై జమ్రాని డ్యాం నిర్మించాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం ఫిబ్రవరి 26న టెండర్ పిలిచింది. ఇందులో 150.6 మీటర్ల ఎత్తుతో కాంక్రీటు గ్రావిటీ డ్యాం నిర్మాణతో పాటు.. ఇతర అనుబంధ పనులకు ఒడు టెండరు వేసింది. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అయితే తాము ఇప్పటి వరకు చేపట్టిన ప్రాజెక్టులలో ఎలాంటి వైఫల్యాలు లేవని.. ఇది మా స్టాండర్డ్స్‌కు ఎగ్జాంపుల్ అని చెప్పింది ఒడు.. అంతేకాదు ఈ అఫిడవిట్‌తో పాటు మేడిగడ్డ బ్యారేజికి సంబంధించిన వివరాలను కూడా సమర్పించింది. ఎవరైనా చెప్పిందల్లా నమ్మేయరు కదా.. అది కూడా కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి.. ఎందుకంటే ప్రాజెక్ట్ ఘన కీర్తి గురించి ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రచారం జరిగింది. సో ఉత్తరాఖండ్ ప్రభుత్వం వెంటనే అలర్టైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు లెటర్ రాసింది. మేడిగడ్డ ప్రాజెక్ట్‌ను నిర్మించింది ఒడు అని న్యూస్‌లో చూశాం.. మరి ప్రాజెక్టు కుంగడానికి ఒడు కారణమా? అని ప్రశ్నించింది.క్వశ్చన్ సింపుల్‌గానే ఉంది.. కానీ దానికి ఆన్సర్ చెప్పడమే ఇప్పుడు కాస్త కంగారుగా ఉంది. ఎందుకంటే ఈ ప్రాజెక్టు వైఫల్యానికి కారణం ఎల్ అండ్ టీనా? లేక కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లా? అని తేల్చాల్సిన పని తెలంగాణ నీటి పారుదల శాఖపై పడింది. అదొక్కటే కాదు.. ఉత్తరాఖండ్ ప్రభుత్వం మరిన్ని ప్రశ్నలు కూడా సంధించింది. మేడిగడ్డ నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టు సంస్థ ఎవరు? సంయుక్త భాగస్వామ్యం అయితే ఎవరి వాటా ఎంత? బ్యారేజీ ప్రధాన స్ట్రక్చర్‌లో వైఫల్యం జరిగిందా? ఈ ఘటన నిర్మాణం సమయంలోనా లేక డిఫెక్ట్ లయబులిటీ పిరియడ్‌లోనా? లేక ఆ తర్వాత జరిగిందా? ఈ వైఫల్యం విపత్తు వల్ల జరిగిందా? లేదా? అనేది కూడా నిర్ధారించాలని కోరింది ఉత్తరాఖండ్ ప్రభుత్వం..అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. అదేంటంటే.. ఇటీవలే కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్.. ప్రభుత్వానికి ఓ లెటర్ రాశారు. అందులో మేడిగడ్డ బ్యారేజీ పని పూర్తయినట్లు పొరపాటున పేర్కొన్నాము. ఈ తప్పును క్షమించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోరారు. దీంతోపాటు దెబ్బతిన్న బ్యారేజీని సొంత ఖర్చుతో బాగు చేయాల్సిన బాధ్యత.. ఏజెన్సీదేనని, లేకుంటే చర్యలు తీసుకోవడంతోపాటు జరిగిన నష్టాన్ని.. ఆ సంస్థ నుంచి వసూలు చేయాలని ఆ లేఖలో కోరారు ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్. అంటే ఇక్కడ ఒడు బాధ్యత వహించే అవకాశం కనిపిస్తోంది.సో ఇప్పుడు తెలంగాణ నీటి పారుదలశాఖ ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి ఎలాంటి ఆన్సర్ ఇస్తుంది అనేది కాస్త ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఆ సమాధానంపైనే ఒడు టెండర్ ఆధారపడి ఉన్నట్టు కనిపిస్తోంది. నిజానికి ఎంతో చరిత్ర ఉన్న ఒడు చరిత్రలో ఓ మాయని మచ్చగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిలిచినట్టు కనిపిస్తోంది. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంతోనే కదా.. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆ కంపెనీ సామర్థ్యంపై అనుమానాలు పెరిగింది? అందుకే కదా ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం కంపెనీ మాటలను నమ్మకుండా.. తెలంగాణను వివరణ కోరింది. ఇటు బీఆర్ఎస్‌కే కాదు.. ఒడుకి కూడా కాళేశ్వరం ప్రాజెక్టు భస్మాసుర హస్తంగా మారినట్టు కనిపిస్తోంది పరిస్థితి.

మిస్ ఫైర్ అయిన యూటీ

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : జూన్ 2న తెలంగాణ ఏర్పడింది. ఆ సమయంలో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. వచ్చే జూన్ 2 నాటికి ఈ గడువు తీరిపోనుంది. ఆ వెంటనే మన బంగారు భాగ్యనగరాన్ని.. కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని బీజేపీ కుట్రచేస్తోంది' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆ వెంటనే గులాబీ నేత హరీష్ రావు మీడియా ముందుకు వచ్చి, హైదరాబాద్‌ను మరికొన్నేళ్లు ఉమ్మడి రాజధానిగా చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు' అంటూ ఆరోపించారు అయితే, ఆ వెంటనే బీజేపీ వీటిని ఖండించింది. తమకు ఎలాంటి రహస్య ఎజెండాలూ లేవని, లోక్‌సభ ఎన్నికల్లో ఉనికిని చాటటానికే కేటీఆర్ అతితెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడింది. ఇటు కాంగ్రెస్ నేతలూ దీనిపై స్పందించారు. కేంద్రం అలాంటి ప్రయత్నాలు చేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇక దీనిపై మేధావులు, సామాజిక వేత్తలూ తమతమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వీరిలో మెజారిటీ వ్యక్తులు దీనిని ఎన్నికల ఎత్తుగడగానే కొట్టిపారేశారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్న కాలంలో ఇలాంటి ఊహాజనిత అంశాలను తెరమీదకు తీసుకొచ్చి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టటం గులాబీ పార్టీ పెద్దలకు అలవాటుగా మారిందని చెప్పుకొచ్చారు. దీనికి ఇటీవలి పరిణామాలే కారణమని వారు చెబుతున్నారు.తెలంగాణ ముఖ్య మంత్రి అయిన నాటి నుంచి తాను లేకపోతే తెలంగాణ అనే కల సాకారమయ్యేదే కాదని, ఈ క్రెడిట్ అంతా తనదేనని గులాబీ బాస్ భావిస్తూ వచ్చారు. తెలంగాణను ఏలటం తనకు తప్ప మరొకరికి సాధ్యం కాదని, యావత్ తెలంగాణ ప్రజలను తన కంటిసైగతో శాసించగలననే భ్రమలో బతుకుతూ వచ్చారు. తన తర్వాత తన కుమారుడు దీనికి పాలకుడవుతాడని నమ్ముతూ వచ్చారు. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల్లో బొక్కబోర్లా పడిన బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తర్వాత గానీ రియాలిటీ ఏంటో అర్థం కాలేదు. నెల తిరగక ముందే నిన్నటిదాకా తన దగ్గర చేతులు కట్టుకుని నిలబడిన నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరి, తన ముచ్చట్లన్నీ బయటపెట్టటంతో కేసీఆర్ షాక్‌కు గురయ్యారు. పులిమీద పుట్రలా ఈడీ వచ్చి కూతురు కవితను అరెస్టు చేసి తీహార్ జైలుకు తరలించటం ఆయనను నిలువునా కుంగదీసింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, తన పాలనాకాలపు వైఫల్యాలను కాంగ్రెస్ సర్కారు ఒక్కొక్కటే బయటపెట్టటం, ఎమ్మెల్యేలూ జారుకోవటం మొదలవటంతో కష్టకాలం మొదలైందనే లెక్కకొచ్చారు. ఈ సమయంలోనే వచ్చిన లోక్‌సభ ఎన్నికలకు టిక్కెట్లు తీసుకునేందుకు కూడా నేతలు ముందుకు రాకపోవటంతో ఆయన గతంలో దర్శనం ఇవ్వటానికే ఇష్టపడని నేతలకు టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. టిక్కెట్లైతే ఇచ్చారు గానీ, గెలవటం ఎలా అనే సమస్య వచ్చింది. దీంతో ఉద్యమకాలం నాటి పాత వ్యూహాలకు పదును పెట్టారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయబోతున్నారనే ముచ్చటను ముందుకు తీసుకొచ్చారు కేటీఆర్.అయితే దీనిని జనం అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే గతంలో ఇలాంటి అనేక వ్యూహాలను గులాబీ పార్టీ తెరమీదికి తీసుకొచ్చిన సంగతి ఇంకా జనం మరచి పోలేదు కాబట్టే. గత నవంబరులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు కొన్ని గంటల ముందు ఏపీ పోలీసులు హడావుడిగా నాగార్జున సాగర్ మీదికి రావటం, తెలంగాణ పోలీసులు వారిని అడ్డుకునే యత్నం చేయటం జరిగింది. అదే సమయంలో తెలంగాణలోని వైసీపీ నేతలు మీడియా ముందుకొచ్చి హైదరాబాద్‌ను యూటీగా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ వెంటనే హడావుడిగా గులాబీ నేతలంతా మీడియా ముందుకొచ్చి, తెలంగాణ నీటి వనరులు కాపాడలన్నా, హైదరాబాద్ ఎప్పటికీ తెలంగాణలోనే ఉండాలన్నా.. ప్రజలు తిరిగి తమకే ఓటేయాలని కోరటం జరిగింది. అయితే, ఈ సెంటిమెంట్ వర్కవుట్ కాలేదు. ఇటీవల తెలంగాణలో బస్సు యాత్ర సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ, ఇదే రాజకీయ వాతావరణం కొనసాగితే 'గోదావరిని మోదీ ఎత్కపోతరు' అనే కొత్త మాట మాట్లాడారు. గోదావరిని ఎత్కపోవడం ఏమిటో కానీ.. తాను సీఎంగా లేకపోతే తెలంగాణకు గుక్కెడు మంచినీళ్లు కూడా దొరకవని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్‌కు దిగారు. తద్వారా ఈ నాలుగు నెలల్లోనే ఇన్ని సమస్యలు వస్తే, ఐదేళ్ల నాటికి జనం సమస్యలతో అల్లాడిపోతారని కేసీఆర్ చెప్పకనే చెప్పారు.మొత్తంగా చెప్పాలంటే.. తాము అధికారంలో ఉన్నప్పుడు అంతా స్వర్గం.. ఇతరులు ఉంటే అంతా నరకం అనేదే వీరు జనానికి చెప్పాలనుకుంటున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com
Prabhatha suryudu News
మంగళవారం 14 - 05 - 2024

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ప్రభాత సూర్యుడు డెస్క్ : పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో సోమవారం పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న వెంకయ్యనాయుడు

మలక్ పేట్ సలీం నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి దంపతులు

కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న చిరంజీవి


మంగళగిరి లో భార్యతో కలిసి ఓటు వేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్

కొడంగల్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

కుప్పంలో ఓటు వేసిన చంద్రబాబు నాయుడు దంపతులు

కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న కిషన్ రెడ్డి

పులివెందులలో ఓటు వేసిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, భార్య భారతి

అలంపూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ బి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటస్ స్కూల్ లో 114పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

హిందూపూర్ లో ఓటు హక్కును వియోగించుకున్న సినీ హీరో బాలకృష్ణ, భార్య వసుంధర దేవి

ఓటు హక్కు వినియోగించుకున్న కేసీఆర్

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215